## గ్రూప్-1 మెయిన్స్‌లో 500కుపైగా మార్కులు

- అత్యధికంగా 570 మార్కులు
- ఎక్కువ మందికి 470-420
- గ్రూప్-1 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ) : గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసింది. పలువురు అభ్యర్థులు 900 మార్కులకు 500కు పైగా మార్కులు సాధించారు. ఓ అభ్యర్థి 570 మార్కులు సాధించగా, ఓ మహిళా అభ్యర్థికి 532.5 మార్కులొచ్చాయి. మరికొందరు 530, 512, 486 మార్కులు సాధించినట్టుగా తెలిసింది. టాపర్ల వివరాలను మాత్రం టీజీపీఎస్సీ వెల్లడించలేదు. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించగా, 21వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. మార్కులను అభ్యర్థి లాగిన్ ఐడీలో మాత్రమే పొందుపరిచారు. టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వంటి వివరాల ద్వారా తెలుసుకునే చాన్స్ ఇచ్చారు.

### 20లోపు అన్ని ఫలితాలు విడుదల

అభ్యర్థులు సోమవారం నుంచి మార్చి 24 సాయంత్రం 5గంటల వరకు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో పేపర్‌కు రూ. వెయ్యి చొప్పున రీకౌంటింగ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థుల మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. జీఆర్ఎల్‌ను విడుదల చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.

## నేడు గ్రూప్-2 ఫలితాల విడుదల

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలకానున్నాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ మంగళవారం విడుదలచేయనున్నది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 2023 ఆగస్టు 29, 30న పరీక్షలు నిర్వహించారు.

### మూల్యాంకనంలో మాడల్ టీచర్లకు ప్రాధాన్యం ఇవ్వాలి: టీఎంఎస్‌టీఏ

ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనంలో మాడల్ స్కూల్ టీచర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ మాడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నేతలు కోరారు. చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు ఎక్స్‌పర్ట్, సీఎస్‌డీవో విధుల్లో అన్యాయం చేయొద్దని ఇంటర్‌బోర్డు సెక్రటరీ కృష్ణఆదిత్యకు వినతిపత్రం సమర్పించారు.

### ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల పరీక్ష ఫలితాలు విడుదల

ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-II పోస్టుల భర్తీ కోసం నిరుడు నవంబర్ 11న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష ఫలితాలు వెల్లడయ్యాయి. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం ఈ ఫలితాలను విడుదల చేసింది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను ఫైనల్ కీ ఆధారంగా వెల్లడించారు.


# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY
## HYDERABAD

(Established by Govt. Act No. 30 of 2008)
Kukatpally, Hyderabad - 500 085, Telangana (India),
Phone: Off: +91-40-23158665 Fax: +91-40-23158665, Web: www.jntuh.ac.in,
E Mail: pa2registrar@jntuh.ac.in

**E-procurement Tender**

SL.No:1, **Tender Notification No. & Date:** JNTUH/ED/Khammam(JNTU Palair)/5117/2025 Date:11.03.2025, **ECV: Rs.70,28,61,598/-, Details:** "Development of Infrastructural Facilities (Buildings & Services) at JNTUH University College of Engineering, Palair, (JNTU Palair) Khammam District"-Reg

For Further details visit https://tender.telangana.gov.in,

DIPR R.O.No.11196-PP/CL/ADVT/1/2024-25 Dt.10-03-2025 Sd/- **REGISTRAR**

# ప్రతిభావంతులకు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ



ల్యాబ్‌ట్యాబ్‌లు అందజేసిన వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, సంస్థ సీఈవో మహాలక్ష్మి పార్థసారథి

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల, బెంగళూరు కేంద్రంగా ఉన్న అనన్య ఎన్జీవో సంస్థల మధ్య ఎంవోయూ లో భాగంగా..యూనివర్సిటీ కళాశాలలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా ప్రతిభావంతులైన 15 మంది విద్యార్థినిలకు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి , రెక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి, అనన్య సంస్థ సీఈవో మహాలక్ష్మి పార్థసారథి, కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.సురేశ్ బాబు ల్యాబ్‌ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే ఫ్రాంట్ ఇంజనీరింగ్ పై అవగాహన తరగతులను నిర్వహించారు.

# విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల అందజేత




కేపీహెచ్‌బీకాలనీ: ప్రతిభావంతులైన విద్యార్థినులను ప్రోత్సహించేందుకు అనన్య సంస్థ 15 ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల, బెంగళూరు కేంద్రంగా ఉన్న అనన్య ఎన్‌జీఓల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా సోమవారం ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. అనన్య సంస్థ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ శిక్షణ కూడా అందిస్తుందన్నారు. తద్వారా కళాశాల, వృత్తి జీవితాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.విజయకుమార్‌రెడ్డి, అనన్య సీఈఓ మహాలక్ష్మి పార్థసారధి, ప్రిన్సిపాల్, ప్రొ. జి.వెంకట నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె. సురేష్‌బాబు పాల్గొన్నారు.

## JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD

(Established by Govt. Act No. 30 of 2008)
Kukatpally, Hyderabad - 500 085, Telangana (India)

HINDU

**E-procurement Tender**

| Sl.No | Tender Notification No. & Date | Details |
|---|---|---|
| 1 | JNTUH/ED/Khammam(JNTU Palair) /5117/2025 Date:11.03.2025 **ECV : Rs.70,28,61,598/-** | "Development of Infrastructural Facilities (Buildings & Services) at JNTUH University College of Engineering, Palair, (JNTU Palair) Khammam District" For Further details visit https://tender.telangana.gov.in |

**DIPR R.O. No. : 1107-PP/CL-AGENCY/ADVT/1/2024-25** **Sd/- REGISTRAR**

## నైపుణ్యాభివృద్ధితో మంచి అవకాశాలు: వీసీ



ప్రతిభావంతులైన పేద విద్యార్థినులకు ల్యాప్‌ట్యాప్‌ల పంపిణీలో వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జేఎన్‌టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం అనన్య ఎన్‌జీవో ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన ప్రతిభావంతులైన పేద విద్యార్థినులు 15మందికి ఆయన చేతుల మీదుగా ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేశారు. జేఎన్‌టీయూ, అనన్య మధ్య ఒప్పందంలో భాగంగా ప్రతిభావంతులైన పేద విద్యార్థినులకు నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ, ఉచితంగా ల్యాప్‌ట్యాప్‌లు అందజేస్తూ వస్తున్నారు. ఆదివారం అనన్య సంస్థ ఆధ్వర్యంలో ఒరాకిల్‌పై 2, 3వ ఏడాది విద్యార్థినులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, అనన్య సీఈవో మహాలక్ష్మి పార్థసారధి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# Telangana Group 1 results declared

TIMES NEWS NETWORK

**RECOUNTING TILL MARCH 24**

| 31,382 | 21,093 | 563 posts |
|---|---|---|
| Eligible candidates | Candidates appeared | Total vacancies |

- March 24: Recounting deadline
- ₹1,000/subject: Recounting fee

**Hyderabad:** The Telangana Public Service Commission (TGPSC) on Monday released provisional marks secured by candidates in the Group 1 Mains examinations.

"Candidates can view their paper-wise marks by entering their TGPSCID, hall ticket number, date of birth, and OTP received on their registered mobile number online on the commission's website," a release issued by the commission said. It added that the marks of a few candidates who were allowed to appear for the exam at the direction of the high court have not been displayed on the website as per the court's orders.

Marks will be available for viewing on the website for a period of one week, starting from 5 pm on Monday. Candidates can submit a request for recounting of marks by making an online payment of ₹1,000 for every subject. The last date to do so is March 24.

The commission said that the marks obtained by the candidates will be hosted on the website after the recounting process. "After resolving all recounting requests, the general ranking list (GRL) will be declared," officials said.

Based on the GRL, the required number of candidates would be picked up for certificate verification. TGPSC will be informing such candidates individually and also through its website.

Burra Venkatesham, chairman of TGPSC, Amir Ulla Khan, Narri Yadaiah, Yarabadi Rama Mohana Rao, and Palavai Rajani Kumari, who are all members of the commission, attended the meeting. A total of 21,093 out of 31,382 eligible candidates appeared for the Group 1 exam, which was conducted to fill 563 posts.